క్లుప్తంగా

అయ్యప్ప ఆలయంలో అన్నదానం


అన్నదానం నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు

ఆసిఫాబాద్‌అర్బన్: జిల్లా కేంద్రంలోని అయ్యప్పస్వామి ఆలయంలో నెల చివరి బుధవారం సందర్భంగా ఆలయం కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయంలో అర్చకులు నగేష్ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేణుగోపాల్, వెంకట్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ గాదెవేణి మల్లేష్, వ్యవస్థాపక అధ్యక్షుడు ఖాండ్రె కిషన్, సభ్యులు సంతోష్, శ్యాం, విశాల్, వినాయక్, బాలరాం, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు


పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న చాహత్ బాజ్‌పాయ్

దహెగాం: ఇంటర్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ముగిశాయి. ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు మంగళవారం, ద్వితీయ సంవత్సరం పరీక్షలు బుధవారం ముగిశాయి. కాగా బుధవారం పరీక్షకు 152 మంది విద్యార్థులకు 145 మంది హాజరు కాగా, ఏడుగురు గైర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రాన్ని అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ తనిఖీ చేశారు. కళాశాలకు అదనపు తరగతి గదుల భవనం పనులను ఆమె పరిశీలించారు. ఆమె వెంట కళాశాల ప్రిన్సిపాల్ అమరేందర్ ఉన్నారు.

కౌటాలలో..

కౌటాల: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. నిమిషం నిబంధన అమలులో ఉండడంతో విద్యార్థులు పరీక్ష కేంద్రానికి పరుగులు తీశారు. మండలంలో పరీక్షకు 222 మంది విద్యార్థులకు గాను 204 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు సీఎస్ టి.స్వరూప, డీవో సునీతలు పేర్కొన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి


పనులు పరిశీలిస్తున్న ఎంపీడీవో గౌరీశంకర్

కాగజ్‌నగర్‌రూరల్: మండలంలోని అందవెల్లి గ్రామంలో నిర్మిస్తున్న సీసీరోడ్లను బుధవారం ఎంపీడీవో గౌరీశంకర్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్లను నాణ్యవంతంగా నిర్మించాలని సూచించారు. గడువులోగా రోడ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పిర్సింగుల పోచయ్య, మాజీ సర్పంచ్ రాజేందర్, సర్పంచ్ మేకర్తి గంగన్న తదితరులు పాల్గొన్నారు.

సాక్షి సినిమాలు

ఆసిఫాబాద్
కుమురంభీం : బలగం

కాగజ్‌నగర్
వెంకటరమణ : బలగం

- ఆసిఫాబాద్‌అర్బన్

కూరగాయల ధరలు

కూరగాయలు	ధర(కిలో)
టమాటా	రూ.20
సిమ్లామిర్చి	80
దోసకాయ	60
చామగడ్డ	80
వంకాయ	60
బీరకాయ	60
కాకరకాయ	60
బెండకాయ	60
అలసంద	40
దొండకాయ	60
పచ్చిమిర్చి	50
పాలకూర	40
సోరకాయ	60
చిక్కుడు కాయ	30
గోబి(పూల్)	40
క్యాబేజ	40

-ఆసిఫాబాద్‌అర్బన్

బస్సు సౌకర్యం కల్పించరూ..!

- ప్రయాణానికి ఇబ్బందులు పడుతున్న మండల వాసులు
- ప్రైవేట్ వాహనాలకు అధిక చార్జీలు చెల్లిస్తున్న వైనం


పెద్దబండ -భూపాలపట్నం ప్రధాన రోడ్డు

సిర్పూర్(టి): మండలంలోని పలు గ్రామాలకు రోడ్డు వసతి ఉన్నా బస్సు సౌకర్యం లేకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు ప్రయాణాలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రైవేటు వాహనాల్లో అధిక ధరలు వెచ్చించి ప్రమాదకరంగా ప్రయాణాలు సాగిస్తున్నారు. మండల కేంద్రం నుంచి మండలంలోని పెద్దబండ, అచ్చెల్లి గ్రామాల మీదుగా భూపాలపట్నం వరకు రోడ్డు వసతి ఉన్నా బస్సు సౌకర్యం లేక అవస్థలు తప్పడం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూపాలపట్నం, అచ్చెల్లి, చింతలకుంట, హీరాపూర్, చుంచుపల్లి గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని మండల వాసులు కోరుతున్నారు. మండల నాయకులు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఫలితం ఉండడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి బస్సు సౌకర్యం కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ప్రైవేట్ వాహనాలే దిక్కు..

మండలంలోని పెద్దబండ గ్రామం నుంచి అచ్చెల్లి, చింతకుంట గ్రామాల మీదుగా భూపాలపట్నం గ్రామం వరకు బీటీ రోడ్డు వసతి ఉన్నా బస్సు సౌకర్యం కల్పించడం లేదు. దీంతో గత్యంతరం లేక ప్రైవేట్ వాహనాల్లో రాకపోకలు కొనసాగిస్తున్నారు. ఇదే అదునుగా ప్రైవేట్ వాహనాల యజమానులు ప్రయాణికుల నుంచి అధిక చార్జీలు వసూలు చేస్తున్నారు. రోడ్డు ఉన్నా బస్సు సౌకర్యం లేకపోవడంతో మండల కేంద్రంతో పాటు సమీపంలోని కాగజ్‌నగర్ పట్టణానికి రాకపోకలు సాగించాలంటే ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి భూపాలపట్నం గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తే ప్రయాణ కష్టాలు తప్పుతాయని ఆయా గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

బస్సు లేక తిప్పలు



మండల కేంద్రం నుంచి సమీపంలోని అచ్చెల్లి, చింతకుంట గ్రామాల మీదుగా ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి. బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రైవేటు వాహనాలకు అధిక ధరలు చెల్లించి ప్రయాణాలు సాగిస్తున్నాం.

- నాగేందర్, సిర్పూర్ (టి)

అధికారులు స్పందించాలి



బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో రోడ్డు వసతి లేక ఇబ్బందులు పడ్డాం. ప్రస్తుతం రోడ్డు ఉన్నా బస్సు సౌకర్యం లేకపోవడంతో రాకపోకలకు అవస్థలు తప్పడం లేదు. ఆర్టీసీ అధికారులు స్పందించాలి.

- వినోద్, సిర్పూర్ (టి)

పాఠశాల దశ జీవితానికి పునాది

కాగజ్‌నగర్‌రూరల్: విద్యార్థుల జీవితానికి పాఠశాల దశ పునాదిలాంటిదని సీఐ నాగరాజు అన్నారు. బుధవారం మండలంలోని చింతగూడ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఎస్సై సోనియా, ప్రధానోపాధ్యాయులు సుధాకర్, ఎస్‌ఎంసీ చైర్మన్ తార, మాజీ ఎంపీటీసీ నాగేందర్, కార్యదర్శి హరీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలని మండల విద్యాధికారి భిక్షపతి అన్నారు. బుధవారం మండలంలోని గజ్జిగూడ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల వార్షికోత్సవం, పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రావు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు హన్మంతు, బిక్షపతి, మాజీ సర్పంచ్ రామయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మోడిలో పాఠశాల వార్షికోత్సవం

కెరమెరి: మండలంలోని మోడి గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మంగళవారం రాత్రి నిర్వహించిన పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. గోండి పాటలపై చిన్నారులు నృత్యాలు చేశారు. ఎంపీపీ పెందోర్ మోతీరాం, జెడ్పీటీసీ సెడ్మకి దుర్పతబాయి, వైస్ ఎంపీపీ అబ్దుల్‌కలాం, ఎంఈవో సుధాకర్, ఎంఎస్‌వో ప్రకాశ్, ఆదివాసీ నాయకులు ఇందిరా, ఆత్రం లక్ష్మణ్, హెచ్‌ఎం ప్రేంసింగ్ పాఠశాల ప్రగతిపై మాట్లాడారు.

పాఠశాలల్లో వీడ్కోలు కార్యక్రమాలు

దహెగాం: మండలంలోని చినరాస్పెల్లి, బీబ్రా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో బుధవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని చినరాస్పెల్లిలో తహసీల్దార్ ప్రహ్లాద్, ఎంపీడీవో సత్యనారాయణ, మండల రైతు బంధు సమితి కన్వీనర్ సంతోష్‌గౌడ్‌లు హాజరయ్యారు. మండల టాపర్‌గా నిలిచిన వారికి రూ.10 వేల నగదు బహుమతి అందజేస్తామని మండల రైతు బంధు సమితి కన్వీనర్ సంతోష్‌గౌడ్ ప్రకటించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ప్రధానోపాధ్యాయుడు పోశం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిర్పూర్ (టి)లో..

సిర్పూర్(టి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల వసతి గృహాల్లో బుధవారం ఫేర్‌వెల్ పార్టీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు చేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంఈవో సోమయ్య, వైస్ ఎంపీపీ ఈర్ల సత్యనారాయణ, ఉపసర్పంచ్ తోట మహేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


కెరమెరిలో నృత్యం చేస్తున్న బాలికలు


సిర్పూర్(టి): నృత్యం చేస్తున్న విద్యార్థినులు

జిల్లా కేంద్రంలో..

ఆసిఫాబాద్/ఆసిఫాబాద్‌అర్బన్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆశ్రమోన్నత బాలుర పాఠశాల 30వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు మణెమ్మ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత స్థానాలు అధిరోహించాలన్నారు. జీసీడీవో శకుంతల, జిల్లా క్రీడల అధికారి మధుసూదన్, హెచ్‌ఎం ధర్మారావు, ఎస్‌ఎంసీ చైర్మన్ బండేరావు, హెచ్‌డబ్ల్యూవో శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్‌లో..

పెంచికల్‌పేట్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు గురువారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం భానుప్రకాష్ మాట్లాడుతూ రానున్న పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించాలని సూచించారు. ఎస్సై విజయ్‌కుమార్, సర్పంచ్‌లు కావ్య, శ్రీనివాస్, సుధాకర్, ఎస్‌ఎంసీ చైర్మన్ పోశన్న, గ్రామస్తులు చౌదరి తిరుపతి, నగునూరి శ్రీనివాస్, ఉపాధ్యాయులు యాదగిరి, సుజాత, లక్ష్మి, భారతి, శ్రీధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కస్తూరిబా విద్యాలయంలో..

కాగజ్‌నగర్‌టౌన్: పట్టణంలోని ఆర్‌ఆర్‌ఓ కాలనీలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం విద్యాలయ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్ కె. జ్యోతి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. పదో తరగతి విద్యార్థినులకు వీడ్కోలు ఏర్పాటు చేశారు. జిల్లా సమగ్ర శిక్షా అభియాన్ కోఆర్డినేటర్ జె.సత్తయ్య, ఎంఈవో బిక్షపతి, నోడల్ ఆఫీసర్ దేవాజీ పాల్గొన్నారు.


కాగజ్‌నగర్‌రూరల్: మాట్లాడుతున్న సీఐ నాగరాజు


దహెగాం: నృత్యం చేస్తున్న విద్యార్థులు


పెంచికల్‌పేట్: నృత్యం చేస్తున్న విద్యార్థులు

నేడు సీతారాముల కల్యాణం

కౌటాల: మండలంలోని తాటిపల్లి గ్రామ సమీపంలోని పెన్‌గంగా నది ఒడ్డున గల శ్రీ సిద్ధి హనుమాన్ ఆలయంలో గురువారం శ్రీ సీతారామ కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎల్ములే దత్తు బుధవారం తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో వేడుకల్లో పాల్గొనాలని ఆయన కోరారు.

కల్యాణానికి శివాలయం ముస్తాబు

కెరమెరి: సీతారాముల కల్యాణానికి మండలంలోని శివాలయం ముస్తాబైంది. నిర్వాహకులు ఆలయాన్ని బుధవారం విద్యుత్ దీపాలతో అలంకరించారు. నేడు ఉదయం 9 గంటలకు బైక్ ర్యాలీ, మధ్యాహ్నం 12:30 గంటలకు సీతారాముల కల్యాణం, సాయంత్రం 4 గంటలకు అంజన్న స్వాముల శోభాయాత్ర ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

పల్లకి ఊరేగింపు

కౌటాల: మండలంలోని తుమ్మిడిహెట్టి ప్రాణహిత పుష్కరఘాట్ నుంచి ఈనెల 23న ప్రారంభమైన కార్తీక్ మహరాజ్ పల్లకి ఊరేగింపు యాత్ర బుధవారం మండలంలోని గుండాయిపేట గ్రామానికి చేరుకుంది.

31న వారసంతల వేలం

దహెగాం: మండలంలోని కుంచవెల్లి గ్రామంలోని వారసంత వేలాన్ని ఈనెల 31న నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి రాకేశ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 28న వారసంతవేలం నిర్వహించగా ప్రభుత్వం ప్రకటించిన అప్‌సెట్ ప్రైజ్ రానందున వేలాన్ని వాయిదా వేశామన్నారు. 31న మరోసారి వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సిర్పూర్(టి): సిర్పూర్(టి) గ్రామపంచాయతీ పరిధిలో ప్రతీ సంవత్సరం నిర్వహించే వారసంత వేలాన్ని 2023 -24 సంవత్సరానికి గాను ఈనెల 31న మధ్యాహ్నం 2 గంటలకు స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఈవో కృష్ణమూర్తి తెలిపారు. వేలంలో పాల్గొనే వారు రూ.50వేల డిపాజిట్ చెల్లించాలని, వేలం గెలుచుకున్న వారు వెంటనే 50శాతం డబ్బులు చెల్లించాలని పేర్కొన్నారు. వేలందారులు జీపీకి ఎలాంటి బకాయిలు ఉండకూడదని, వేలంపై తుది నిర్ణయం గ్రామపంచాయతీదేనన్నారు.

ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

కాగజ్‌నగర్‌టౌన్: పట్టణంలోని ఎన్టీఆర్ చౌక్‌లో టీడీపీ 41వ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు గుళ్లపల్లి ఆనంద్ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు పార్టీ జెండాను ఆవిష్కరించి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మైనార్టీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు


ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

సిర్పూర్(టి): మైనార్టీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న మండలంలోని మైనార్టీలకు బుధవారం ఎంపీడీవో రాజేశ్వర్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలంలో మొత్తం 88 మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోగా 43 మంది ఇంటర్వ్యూలకు హాజరైనట్లు ఎంపీడీవో తెలిపారు. ఎంపీవో మహేందర్‌రెడ్డి, ఎస్‌బీఐ సిర్పూర్(టి) అసిస్టెంట్ మేనేజర్ చాంద్‌బాషా, తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజరు రాజగోపాల్, ఈవో కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరు పోషకాహారం తీసుకోవాలి


మాట్లాడుతున్న ఐసీడీఎస్ సీడీపీవో సురేఖ

దహెగాం: గర్భిణులు, బాలింతలు మంచి పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో సురేఖ అన్నారు. బుధవారం మండలంలోని బొర్లకుంట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణమాసం కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన చేయించారు. ఆమె మాట్లాడుతూ పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనసూయ, అంగన్‌వాడీ కార్యకర్త విజయకుమారి పాల్గొన్నారు.

కౌటాల: పోషణ్ మాసోత్సవాల్లో భాగంగా బుధవారం మండలంలోని వీర్దండి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. చిన్నపిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షకీరాబేగం మాట్లాడుతూ పిల్లలకు పోషకాహారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రదీప్, రావుజీ, ప్రశాంత్, మహేశ్వరి, అంగన్‌వాడీ టీచర్ మమతా, ఆశవర్కర్ అర్చన, సంగీత, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

గోయగాంలో గ్రంథాలయం ప్రారంభం


గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ రజిత

కెరమెరి: మండలంలోని గోయగాం గ్రామ పంచాయతీలో బుధవారం గ్రంథాలయాన్ని ప్రారంభించారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, సావర్‌కెడా ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం కడేర్ల రంగయ్య రూ.10 వేలు విరాళంగా ఇవ్వగా యువత గ్రంథాలయ పుస్తకాలు కొనుగోలు చేసి గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రజిత ఆధ్వర్యంలో యువకులు రంగయ్యకు సన్మానం చేసి పెన్ను బహూకరించారు. కార్యక్రమంలో ఎంపీవో సుదర్శన్, గ్రామ పెద్దలు శంకర్, పాండురంగ్, కనక ప్రభాకర్, బాపు, హెచ్‌ఎంలు నల్లగొండ్ రమేశ్, సత్యనారాయణ, టీచర్లు మురళి, ప్రవీణ్, గణేశ్, రవితేజ, శుభం, విజయ్, సురేశ్ ఉన్నారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి


ఆసిఫాబాద్‌అర్బన్: మాట్లాడుతున్న సంఘం నాయకులు

ఆసిఫాబాద్‌అర్బన్: హైదరాబాద్‌లోని ఛత్రపతి శివాజీ మహరాజ్ భవనంలో మంగళవారం ఆరె సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపల్లి శివాజీపై దాడికి పాల్పడ్డ దుండగులను కఠినంగా శిక్షించాలని సంఘం జిల్లా అధ్యక్షుడు జైరామ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాదారం హెచ్చరించారు. శివాజీపై జరిగిన దాడిని ఖండిస్తూ బుధవారం జిల్లా కేంద్రంలోని సంఘం భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. జిల్లా ఉపాధ్యక్షులు కోలె బిక్కాజి, ప్రధాన కార్యదర్శి సప్త శ్రీనివాస్, నాయకులు గోపాల్, తిరుపతి, అన్నారావ్, మారుతి, రమేశ్, శంకర్, సంతోష్, మనోహర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సిర్పూర్(టి)లో..

సిర్పూర్(టి): ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపల్లి శివాజీపై దాడి చేసిన దుండగులను పోలీసులు గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆరె సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు చన్కపురె శంకర్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆరె సంక్షేమ సంఘం మండల గౌరవ అధ్యక్షుడు ఎల్ములే శంకర్, ఉపాధ్యక్షుడు బొట్టుపల్లి మోహన్, నాయకులు కర్మరె శ్యాంరావ్, ఎల్ములే అశోక్, నాగేందర్, సదాశివ్ పాల్గొన్నారు.

కౌటాలలో..

కౌటాల: ఆరె సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టిపెల్లి శివాజీపై భౌతిక దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఆరె సంఘం నాయకులు ఫిర్యాదు చేశారు. సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు నారులే వానుపటేల్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎకోన్‌కర్ దామోదర్, నాయకులు శ్యాంరావ్, మోరేశ్, ప్రకాశ్, ఎల్ములే మధుకర్, తులసీరామ్, సంతోష్, సునీల్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షల సమయంలో అప్రమత్తంగా ఉండాలి


అవగాహన కల్పిస్తున్న షీటీం బృందం

ఆసిఫాబాద్‌అర్బన్: విద్యార్థులు పరీక్షల సమయంలో ఆకతాయిల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని షీటీం ఇన్‌చార్జి సునీత విద్యార్థులకు సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బాబాపూర్ మైనార్టీ (బాలికల) పాఠశాల, కేజీబీవీ, మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాలలో మహిళలపై హింస, ఈవ్‌టీజింగ్, సైబర్ క్రైమ్‌కు గురైతే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అత్యవసర సమయంలో డయల్ 100, ఆసిఫాబాద్ షీటీం నంబర్ 87126 70564లలో సంప్రదించాలని సూచించారు. అపరిచితులకు ఫోన్ నంబర్లు ఇవ్వరాదని, అనుమానితులు ఎదురైతే షీటీంకు సమాచారం ఇవ్వాలని, అపరిచితుల వాహనాల్లో వెళ్లరాదని తెలిపారు. కార్యక్రమంలో జైనూర్ ఎస్సై లావణ్య, షీటీం సభ్యులు స్వప్న, శ్రీలత, విలేజ్ అధికారులు, ప్రిన్సిపాళ్లు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి


క్రీడాకారులతో డీఎస్పీ కరుణాకర్, సీఐ నాగరాజు

పెంచికల్‌పేట్: గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలని కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న మండలస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి స్థానంలో నిలిచిన మురళీగూడ జట్టుకు రూ.10వేలు, ద్వితీయ బహుమతి కమ్మర్‌గాం జట్టుకు రూ.7వేలు, మూడో బహుమతి ఎల్కపల్లి జట్టుకు రూ.5వేల నగదు అందజేశారు. కాగజ్‌నగర్‌రూరల్ సీఐ నాగరాజు, ఎస్సై విజయ్‌కుమార్, ఎంపీడీవో గంగాసింగ్, సర్పంచ్‌లు శ్రీనివాస్, సంజీవ్, చంద్రమౌళి, సుధాకర్, ఈశ్వరిబాయి, మధునయ్య, ఎంపీటీసీ రాజన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరికి ఉపాధి పని కల్పించాలి

కెరమెరి: జాబ్‌కార్డు కలిగి ఉండి పని చేసే ఆసక్తి ఉన్న కూలీలు ప్రతీ ఒక్కరికి పని కల్పించాలని ఎంపీడీవో సత్యనారాయణ, ఏపీవో మల్లయ్య అన్నారు. బుధవారం మండలంలోని సుర్దాపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మస్టర్లను పరిశీలించారు. వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. టీఏ, ఎఫ్ఏ ఉన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

కౌటాల: మండల తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్.సాయన్నను బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు బోర్కుట్ విఠల్, కస్తూరి సత్యనారాయణ, ఎల్క రవి తదితరులు పాల్గొన్నారు.